మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 27-11-2025 | సంపుటి : 14 | సంచిక :171 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 27-11-2025 | Volume :14 | Issue:171 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఇమ్రాన్ ఖాన్‌కు ఏమైంది..



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ ను జైలులోనే హతమార్చారంటూ సోషల్ మీడియాల్లో దిగ్భ్రాంతికరమైన కథనాలు వెలువడుతున్నాయి. వీటికి సంబంధించినవిగా చెబుతున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. 2023 నుంచి అడియాలా జైలులో ఉంటున్న ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో టార్చర్ పెట్టి చంపేశారని కథనాలు వెలువడుతున్నాయి. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐ, అసిమ్ మునీర్ కలిసి ఆయనను హత మార్చినట్టు బలూచిస్థాన్ విదేశాంగ శాక తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. అయితే ఈ కథనాలను అధికారింగా ఇంకా ఎవరూ ధ్రువీకరించలేదు. ఇమ్రాన్ ఖాన్‌కు సంబంధిం చిన వార్తలు సోషల్ మీడియోలో రావడంతో పెద్ద ఎత్తున ఆయన మద్దతుదారులు జైలు బయట గుమిగూ డినట్టు, ఇమ్రాన్ ఖాన్ కుటుంబ సభ్యులను జైలులోకి అనుమతించాలని డిమాండ్లు చేస్తున్న ట్టు తెలుస్తోంది.

2లో

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ కు రూ.7,280 కోట్లు కేటాయించిందని తెలిపారు. పుణె నగరంలో మెట్రో రైలు పొడిగింపునకు రూ.9,858 కోట్లు కేటాయించినట్లు వివరించారు. దేవభూమి ద్వారక - కర్నాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అందుకు రూ.1,457 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. బద్లాపూర్ - కర్జాత్ థర్డ్, ఫోర్త్ రైల్వే



పనులకు సైతం అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఈ రోజు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న

2లో

## కవిత హాట్ కామెంట్స్



**హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో.. అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా

2లో

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్..

**హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం సరికాదన్నారు.

**కేటీఆర్, హరీశ్ రావులే టార్గెట్‌గా..**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటం తో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటు న్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల

2లో









## సఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ ప్రారంభోత్సవం

## 1300 కోట్లతో దేశంలోనే తొలి కేంద్రం

**హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** విమానయాన రంగంలో హైదరాబాద్ ను మరింత అభివృద్ధి చేయాలని భావించిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా నగరంలో ఏర్పాటు చేసిన అతి పెద్ద జీఎంఆర్ శాఫ్రాన్ ఎయిర్‌పార్క్ సెజ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. హైదరాబాద్ నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటుగా మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన తర్వాత పీఎం మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ మాట్లాడుతూ.. హైదరా బాద్ నగరంలో ఏర్పాటు చేసిన శాఫ్రాన్ సంస్థకు కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. ఇండియా కూడా ఇప్పటికే 1500 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్‌ల సర్వీస్ సెంటర్ ఇండియాలో ఏర్పాటు కావడం ఎంతో ఉపయో గకరం అన్నారు. తమ ప్రభుత్వం దేశంలో ఎంఎస్ ఎంఈలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని.. అందుకోసం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపా రు. అలానే కొన్ని రంగాల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించినట్లు ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.

నగరంలోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్ సెజ్‌లో ఏర్పాటు చేసిన శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా అనేది.. లీడింగ్ ఎడ్జ్ ఏవియేషన్ ప్రొపల్షన్(ఎల్‌ఈఏపీ-లీప్) ఇంజిన్‌ల కోసం కేటాయించిన ఒక ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) కేంద్రం. ఈ లీప్ ఇంజిన్‌లు ఎయిర్‌బస్ %రా%320 నియో, బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు శక్తిని అందిస్తాయి అంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం.. ఏరోస్పేస్, రక్షణ రంగంలో రాష్ట్ర వృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కేంద్రం..భారతదేశంలో లీప్ ఇంజిన్‌ల మొట్టమొదటి ఎంఆర్‌ఓ కేంద్రం అని చెప్పుకొచ్చారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వల్ల 1,000 మందికి పైగా నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ఉపాధి లభిస్తుందన్నారు .హైదరాబాద్ భారతదేశంలోనే.. అత్యంత ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా నిలుస్తుందన్నారు. తెలంగాణలో సుమారు 25 కన్నా ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలతో పాటుగా 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు.

## సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టుకు...




**హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు.సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 46 తీసుకొచ్చిందని పిటిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీలకు 117 సర్పంచు స్థానాలనే రిజర్వు చేశారని చెప్పారు.

సంగారెడ్డి జిల్లాలో బీసీ రిజర్వేషన్లు 19 శాతమే ఉందని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వు చేసేలా ఆదేశించాలని కోర్టును పిటిషనర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46కు ఈ రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని మరో పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవిదేవి బుధవారం విచారణ చేపట్టారు. తదపరి విచారణను రేపటికి అంటే.. గురువారానికి వాయిదా వేశారు.

## అప్పులు తీర్చేందుకు సర్వీస్ తుపాకీని తాకట్టు పెట్టిన ఎస్సై

**హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్ పోలీస్ శాఖలో ఓ ఎస్సై నిర్వాకం తీవ్ర కలకలం రేపుతోంది. బెట్టింగ్ వ్యసనంతో చేసిన అప్పులు తీర్చేందుకు ఏకంగా తన సర్వీస్ తుపాకీతో పాటు, కేసులో స్వాధీనం చేసుకున్న బంగారాన్ని తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై భాను ప్రకాశ్ బరితెగింపు పోలీస్ శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా మారింది.వివరాల్లోకి వెళ్తే, ఎస్సై భాను ప్రకాశ్ బెట్టింగ్‌లకు బానిసై భారీగా అప్పుల పాలైనట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక ఇబ్బందుల

2లో



## రేవంత్ ఇంటి పేరు అనుముల కాదు అనకొండ...



**వరంగల్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విరుచుకు పడ్డారు. రేవంత్ అవినీతి అనకొండ అని అంటూ వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో పర్యటిస్తున్న కేటీఆర్.. సంగెం మండలంలోని టెక్స్ టైల్

2లో

# ఇమ్రాన్ ఖాన్‌కు ఏమైంది..

ఇందుకు సంబంధించిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. అడియాలా జైలులోనే ఆయనను హత్య చేసినట్టు పాకిస్థాన్ సోషల్ మీడియాలో కాకుండా అఫ్గాన్ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి.

కొద్ది నెలలుగా బాహ్యప్రపంచానికి దూరంగా..

కాగా, గత కొద్ది నెలలుగా ఇమ్రాన్ ఖాన్ వివరాలు బయటకు రావడం లేదు. ఆయనను కలవడానికి వీళ్లేదంటూ కుటుంబసభ్యులు, మిత్రులు, రాజకీయనాయకులపై ఆంక్షలు విధించినట్టు చెబుతున్నారు. ఇమ్రాన్ సోదరీమణులు మంగళవారంనాడు ఆయనను కలిసేందుకు ప్రయత్నించినప్పటికీ అధికారులు నిరాకరించడంతో ఇమ్రాన్ జైలులోనే మరణించారనే వార్తలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. అనారోగ్యంతో ఇమ్రాన్ మరణించి ఉంటారనే వార్తలు కూడా వినిపిస్తున్నప్పటికీ అధికారికంగా ధ్రువీకరించే ఆధారాలు మాత్రం బయటకు రాలేదు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19, 919 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తవుతాయని మంత్రి అశ్విని వైష్ణవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంబై సమీపంలోని బద్లాపూర్ – కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్‌లకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు ద్వారా లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్ష ప్రయోజం చేకూరుతుందన్నారు. అలాగే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. పుణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనుందన్నారు. దీని ద్వారా 32 కిలోమీటర్ల మేర కొత్త లైన్ వేసేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ మార్గం ఖరడి నుంచి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుంచి మాణిక్ బాగ్ వరకు ఈ మెట్రొ రైలు నడవనుందన్నారు. ట్రాఫిక్ జామ్‌తో నిత్య నరకం చూస్తున్న పుణే వాసులకు ఇది పెద్ద ఉపశమనం కలిగిస్తుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించి.. స్వదేశంలోనే దీనిని అభివృద్ధి చేసుకునే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. దాంతో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 7,280 కోట్లు కేటాయించింది. భారత్‌లో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు.

# కవిత హాట్ కామెంట్స్

జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు. 21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు. ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

# బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్..

వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు.చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

# అప్పులు తీర్చేందుకు సర్వీస్ తుపాకీని తాకట్టు పెట్టిన ఎస్సై

నుంచి బయటపడేందుకు అడ్డదారులు తొక్కాడు. ఓ రికవరీ కేసులో భాగంగా స్వాధీనం చేసుకున్న ఐదు తులాల బంగారాన్ని తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు విచారణలో తేలింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.అంతేకాకుండా, భాను ప్రకాశ్ వద్ద ఉండాల్సిన సర్వీస్ గన్ కనిపించకపోవడంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. ఈ విషయంపై వారు నిలదీయగా, ఎస్సై నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో లోతుగా విచారించగా, బంగారంతో పాటే తుపాకీని కూడా ఓ బ్రోకర్ వద్ద తాకట్టు పెట్టి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి పనులకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# రేవంత్ ఇంటి పేరు అనుముల కాదు అనకొండ...

పార్క్‌ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. రేవంత్ ఇంటి పేరు అనుముల కాదని అనకొండ అంటూ మండిపడ్డారు. ఆయన అన్నదమ్ములు ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. బీసీల ఓట్లు కొల్లగొట్టేందుకే రిజర్వేషన్ల డ్రామా ఆడారని.. బీసీలను మోసం చేసినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ విజన్‌కు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ నిదర్శనమని చెప్పుకొచ్చారు. నేతన్నలకు ఆలంబనగా నిలిచిన జిల్లా ఓరుగల్లు అని అన్నారు. నేతన్నలు సూరత్, బీవండి లాంటి ప్రాంతాలకు వలసపోకుండా ఉండేందుకు కేసీఆర్ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఎనిమిదేళ్ల కిందట దీన్ని ప్రారంభించామని.. కైటెక్స్, యంగ్ వన్, గణేశా కంపెనీలు 30 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అన్నారు. ఈ రెండేళ్లు ఇక్కడ అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని తెలిపారు. కేఎమ్‌టీపీ.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ అని.. దీన్ని కేంద్రం స్ఫూర్తిగా తీసుకుని పీఎం మిత్ర తీసుకొచ్చిందన్నారు. తెలంగాణ పాటిస్తుంది.. దేశం అనుసరిస్తోంది అనడానికి ఇది నిదర్శనమని వెల్లడించారు. ఎవరి ప్రయోజనాల కోసం 27 మున్సిపాలిటీలను హైదరాబాద్‌లో కలిపారని మాజీ మంత్రి ప్రశ్నించారు. రైతుల దగ్గర తక్కువ ధరకి తీసుకొని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని లక్షల ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ స్కీమ్ తీసుకొచ్చారని మండిపడ్డారు. 5 లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడుతూ రేవంత్ తన అన్నదమ్ముళ్ళ కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం ఆ ల్యాండ్ ఉపయోగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మోడల్.. రాహుల్ మోడల్ అంటూ భజన చేస్తున్నారు తప్పా ఏం లేదని కేటీఆర్ కామెంట్స్ చేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## ప్రతి పౌరునికి సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యం





**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఇంటర్ జిల్లా విద్యాధికారి కల్లూరి జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు పి రాధిక ముఖ్యఅతిథిగా విచ్చేసి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కులమత జాతి వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు బాధ్యతలు కూడా పౌరులు రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్,హరిత కుమారి,చైతన్య రహీమున్నీసా, సలేహబాను,అనురాధ,భవాని సైదులు,నరేష్,రవీందర్, పులి వెంకటేశ్వర్లు,మహేష్,ఉదయ్, రాపోలు శ్రీనివాస్,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై వ్యాస రచన పోటీలు





**పోచారం నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు భారత రాజ్యాంగం దాని విశిష్ట వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ తో కలిసి స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు యాదయ్య కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం పై అవగాహన ఉన్నప్పుడే శాస్త్రీయ ఆలోచన పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రాజేంద్ర స్ఫూర్తి పెంపొందించే విధంగా ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘసంస్కర్తలు, పాల్గొన్నారు.

# కోలుకొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సదుపాయాలు కలిగిస్తున్న గ్రామస్థులు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 56 మంది విద్యార్థులకు యాభై వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, మధ్యాహ్న భోజన ప్లేట్లు, రాగి జావ కొరకు గ్లాసులు, షూ, రెండు జతల సాక్సులు, ఐడెంటిటీ కార్డులను కోలుకొండ గ్రామానికి చెందిన సోమా కృష్ణమూర్తి, పద్మలు, వారి బంధువుల సహకారంతో సమకూర్చారు. వారి తల్లిదండ్రులు సోమా చంద్రమౌళి, అహల్యల జ్ఞాపకార్థం ఈ సదుపాయాలు చేసామని, ఇకముందు కూడా మరింత సహకారం అందిస్తామని వారు తెలియజేసారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మర్యాల రమేశ్ గతంలో ఇదే విద్యార్థులకు స్పోర్ట్ యూనిఫాం అందించడంతో పాటు, ఈ కార్యక్రమానికి సహకరించినట్లు ప్రధానోపాధ్యాయుడు జి. శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో జి. కళావతి మాట్లాడుతూ, పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వం ద్వారా ఒక టీచర్, ఆయా నియామకమై పని చేస్తున్నారని, పెయింటింగ్, ఇతర సామాగ్రి సమకూరాయని, ఈ ప్రీ ప్రైమరి తరగతుల అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని అన్నారు. పాఠశాల ఏఏపిసి ఛైర్మన్ వి.హెచ్. సులోచన మాట్లాడుతూ, ఇక్కడ విద్యార్థుల విద్యాభివృద్ధి ముందంజలో ఉందని, పాఠశాలకు అన్ని రకాలుగా సహకరిస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో గ్రామానికి చెందిన యోగా మాస్టర్ సత్యం, విద్యాభిమాని కె.ప్రభాకర్, ఎన్. మోహన మురళి, నాగలక్ష్మి, ఎన్. భవానీ, సి.హెచ్. స్వప్న, ఎం. కరుణ, వి. మమత, పి. వైదేహి, సమ్రీన్ ఉపాధ్యాయులు డి. రామన్న, ఎం. సుజాత, కె. ధనలక్ష్మి, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాల వేసుకుంటే ప్రభుత్వం 40 రోజులు సెలవులు ఇస్తుందా అని నిలదీత

అయ్యప్ప మాల ధరించిన ఉద్యోగులు, ధరించాలనుకునే వారు సెలవులు పెట్టాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులు సూచించడంపై బీజేపీ నేత చికోటి ప్రవీణ్ స్పందించారు. అయ్యప్ప మాల ధరించిన కంచన్‌బాగ్ ఎస్సైకి డీఎస్పీ మెమో జారీ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవులు పెట్టి మాల ధరించాలని చెబుతున్నారని, మరి 40 రోజుల పాటు పోలీసులకు ప్రభుత్వం సెలవులు మంజూరు చేస్తుందా అని ఆయన ప్రశ్నించారు.మెమోలో గడ్డం పెంచవద్దని, సాధారణ దుస్తుల్లో విధులకు హాజరు కావొద్దని పేర్కొనడం ఏమిటని ఆయన నిలదీశారు. మాలధారణ అనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని, దీనిని ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. ఇతర మతస్తుల పండుగలకు సెలవులు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తూ, పని గంటలు తగ్గిస్తారని ఆయన అన్నారు. హిందువుల పండుగలకే ఇలాంటి నిబంధనలు ఎందుకు విధిస్తారని ఆయన ప్రశ్నించారు.హిందువులు, అయ్యప్ప స్వాములు వీధుల్లోకి వస్తే పరిస్థితి వేరుగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన పోలీసు శాఖలోనే ఇలాంటి పొరపాట్లు జరిగితే ఎలా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే పోలీస్ శాఖ ఉందని, పోలీసులకు ఆయన ఆదేశాలు జారీ చేయడం లేదా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో హిందూ వ్యతిరేకిగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు.

# చిల్కానగర్ పెద్ద మజీద్ పునర్నిర్మాణంలో అన్ని రకాలుగా సహకరిస్తా

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్





**ఉప్పల్, నవంబర్ 26( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని మసీద్ ఏ అక్సా (చిల్కానగర్ పెద్ద మస్జిద్) అధ్యక్షులు యూసుఫ్ బాయ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపడుతున్న పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి హాజరయ్యారు.అనంతరం మజీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజు లను శాలువాతో సత్కరించి మజీద్ నిర్మాణ పనుల్లో వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ పెద్ద మజీద్ ఎంతో ప్రసిద్ధి గాంచిందని దాని పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తాను ముందుండి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, కోకొండ జగన్, సుందర్, అబ్బు బాయ్, అనీఫ్, షఫీ, గౌస్, సకినాల చందు, బాబా , మహమ్మద్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్విలైట్ రెస్టారెంట్ ఓపెన్ చేసిన తోటకూర అజయ్ యాదవ్



**పోచారం ,నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ కమాన్ వద్ద ట్విలైట్ రెస్టారెంట్ ఓపెనింగ్ రిబ్బన్ కట్ చేసిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్

వారు మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ దినదిన అభివృద్ధి చెందాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ ప్రదీప్ కుమార్(ఏఈ నారపల్లి)కే దామోదర్, కే ప్రమోద్, కే కృష్ణవేణి, వారన్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక ఫోకస్

## –కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లోని న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలో వెంటనే రూ.19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.న్యూ భరత్ నగర్ కాలనీలో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.కాలనీ లో త్వరలోనే సీసీ రోడ్లను సైతం నిర్మాణం చేపటనున్నట్లు గా ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇవే కాకుండా అభివృద్ధి పనులను చేపట్టి ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్టుగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ ,ఏ. ఈ. రాజ్ కుమార్ ,శానిటేషన్ డి. ఈ. సాయి తరుణ్,

న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్ ,కడిగె శేఖర్,ఉపాధ్యక్షులు మెట్టు కనకా రెడ్డి ,సల్లా ప్రభాకర్ రెడ్డి,వేముల దుర్గారెడ్డి ,జాయింట్ సెక్రెటరీ దోమకొండ నరసింహులు ఆర్గనైజర్ సెక్రెటరీ కూశంగళ రవి ముదిరాజ్ ,హరి శంకర్ ,సుందర్ రావు,సోమచారి,కల్చరల్ సెక్రెటరీ విగ్రహాల శ్రీకాంత్ చారి ,ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్ పంగ నరసింహారెడ్డి అన్నపురెడ్డి వెంకటరెడ్డివెంకటయ్య ,సురేష్ గౌడ్,నరసింహ చారి, సుందర్ రావు, గౌరిశెట్టి చంద్రశేఖర్ మిశ్రీలాల్, గోండు కైలా కృష్ణారెడ్డి, సల్ల ప్రతాప్ రెడ్డి,పూస నర్సిములు,న్యూ భారత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.


# పోచారం ఐటీసీ కారిడార్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పోచారం నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం ఐటిసి కారిడార్ పోలీస్ స్టేషన్లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. సీఐ రాజు మాట్లాడుతూ సీనియర్ల ఆదేశానుసారం పోచారం పోలీస్ స్టేషన్ లో రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నామని, ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, ప్రజలు పాల్గొన్నారు అని అన్నారు.

# హబ్సిగూడ లో నూతన రోడ్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు

## – ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లోని మధురానగర్, గణేష్ నగర్, వాసవినగర్, వెంకట్ రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో గుంతల రోడ్ల సమస్య పరిష్కారానికి తగు చర్యలు, నూతన రోడ్ల ఏర్పాటుకు తీసుకుంటు న్నామని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు పలువురు స్థానికులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్య టించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హబ్సిగూడ పరిధిలోని పురాతన రోడ్ల స్థానం లో కొత్త రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిపై స్థానిక ఎ.ఇ. సాయికిరణ్, సూపర్వైజర్ రమేష్ లకు రోడ్ల గురించి వివరించినట్లు తెలిపారు. త్వరలోనే సమ స్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహయాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీష్, అశోక్రెడ్డి, వెంకట్రెడ్డి నగర్ కాలనీ నేతలు యాకాంతరావు, రవీందర్, వేణు, శోభన్, శారధ, ఆకుల సురేష్, రఘు పటేల్, వాసవి నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసాచారి, కిషోర్, ప్రకాష్, రాజే ష్, నారాయణరెడ్డి, సిద్ధులు, గణేష్, సంతోష్, శిరీష, వెంక టేష్, రాంరెడ్డి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి రాకేష్, భాను, రాములు, నవీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

# కౌన్సిల్లో ప్రశ్నించిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

## స్పందించిన అధికారులు





**ఉప్పల్, నవంబర్ 26( నమస్తే హైదరాబాద్):** జిహెచ్ఎంసి పాలకవర్గ మంగళవారం జరిగిన సమావేశంలో రామంతపూర్ చిన్న చెరువు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండిపోయి తీవ్ర అస్వచ్ఛత మరియు అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులను గట్టిగా ప్రశ్నించారు. ‘‘ఇది రామంతపూర్ చెరువా%%% లేక క్రికెట్ స్టేడియమా?’’ అని ఆమె ప్రశ్నించడంతో అధికారులు వెంటనే స్పందించారు.ఈ నేపథ్యంలో, ఉన్నతాధికారులు ఈరోజు ఉదయం చిన్న చెరువులో గుర్రపుడెక్క తొలగింపు కోసం ప్రత్యేక మిషన్ను పంపించారు. చెరువులోని గుర్రపుడెక్క పూర్తిగా తొలగింపులు ముగిసే వరకు ఆ మిషన్ అక్కడే కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటోమాలజిస్ట్ మాధవరెడ్డి, ఏఈ నరేష్ రెడ్డి, ఉప్పల్ ఫాగింగ్ ఇంచార్జ్ మహేందర్, సీనియర్ బీజేపీ నాయకులు ముత్తినేని జగదీష్, బండారు వెంకటరావు, వెంపటి శ్రీనివాస్, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎక్కడ? కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన తప్పుగా జరిగిందని, బీసీల సంఖ్యను తగ్గించి నమోదు చేశారని ఆరోపించారు. మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో బీసీల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఇది ప్రభుత్వం 5–6 శాతం బీసీ జనాభాను తగ్గించిందనడానికి నిదర్శనమని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ల లెక్కలు తప్పుగా ఉన్నాయని కవిత పేర్కొన్నారు.



# రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తా లోని విగ్రహాల గుట్ట వద్ద జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ స్థానికులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విగ్రహాల సముదాయం చుట్టూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పటిష్టవంతంగా ఉండాలని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తే చాలా సంవత్సరాల పాటు మన్నికగా నిలవగలదని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల జీవనోపాధికి చర్యలు



**నమస్తే హైదరాబాద్ :** సీతంపేట రూరల్, నవంబరు26: గిరిజనుల జీవనోపాధి మెరుగుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర నోడల్ అధికారి డా.సుజాతశర్మ ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా సీతంపేట ఏజెన్సీలో బుధవారం పర్యటించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాతొలుత ఐటీడీఏ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అటవీ ఉత్పత్తుల దిగుబడి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలు గిరిజన రైతులకు తెలియజేయాలని, పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయాలని ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవమయ్యేలా చూడాలన్నారు. మలేరియా, డెంగ్యు , సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పీహెచ్సీలు 24గంటలు పనిచేసేలా చూడాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు వినియోగంలో ఉండాలని, మరుగుదొడ్లు కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. వీడీవీకేల ద్వారా జీడిపంటను ప్రోసెసింగ్ చేయాలని సూచించారు. ఆ తర్వాత ఆమె మెట్టుగూడ జలపాతాన్ని పరిశీలించారు. ఇక్కడకు వచ్చే పర్యాటకుల సంఖ్య, సిబ్బంది వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జలపాతం వద్ద ఉన్న ఫోటోషూట్ వేదికపై కలెక్టర్ ప్రభాకరరెడ్డితో కలిసి ఫొటోలు దిగారు.కేంద్ర పథకాలు అందుతున్నాయా?


భామిని: కేంద్ర పథకాలు అందుతున్నాయా? లేదా అని సెంట్రల్ నోడల్ అధికారి సుజాతశర్మ ఆదర్శ గ్రామం మనుమకొండలో గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. పీఎం జన్మన్, పీఎం కిసాన్, గర్భిణులు, బాలింతలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకంలో 56 ఇళ్లు మంజూరవగా.. 35 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. బిల్లులు అందితే డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేస్తామని గిరిజనులు తెలిపారు. స్వయం కృషితో ఆర్థిక అభివృద్ధి చెందొచ్చని, ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. అనంతరం ఆమె బోడగూడ మోడల్ అంగన్వాడీ కేంద్రం, బత్తిలి పీహెచ్సీని సైతం పరిశీలించారు. తమ గ్రామానికి పాఠశాల, సచివాలయం పనులు పూర్తి చేయాలని పలువురు గ్రామస్థులు వినతిపత్రం అందించారు. ఈ పర్యటనలో జేసీ యశ్వంత్కుమార్రెడ్డి, ఇన్చార్జి పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఎంహెచ్వో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి దుకాణం వేలంపాట రూ. 16 వేలకు దక్కించుకున్న ఊర్మిళ



**ఉప్పల్, నవంబర్ 26( నమస్తే హైదరాబాద్)** ఉప్పల్ వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 2026 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కు లైసెన్సు కొరకు ఉదయం 11:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగవేలం ఈవో పెద్దిగారు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలం పాటలో సంబంధించిన షరతులను సమ్మతిని తెలుపుతూ సంతకము చేసిన డిపాజిట్ చెల్లించి వేలంపాటలో ఏడు మంది పాల్గొన్నారు. వేలం పాటలు ఏడుగురు పాల్గొనగా టి. ఊర్మిళ అనే మహిళ 16 వేలకు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. హక్కు కాలపరిమితి(లైసెన్స్ ) 01-01-2026 నుండి 31-12-2026 వరకు ఉంటుందని ఈ.వో. పెద్దిగారు శ్రీకాంత్ తెలిపారు. హక్కు పొందిన దుకాణదారు ధరల బోర్డు (2)తయారు చేసి దేవస్థానంలో ఉంచాల్సి ఉంటుందన్నారు. దేవస్థానము వారు నిర్ణయించిన ప్రదేశములోనే సదరు దుకాణము నిర్వహించాలని, కాలపరిమితి ముగిసిన పిమ్మట సదురు దుకాణం ఖాళీ చేసి దేవస్థానము నకు అప్పగించాలని ఆలయ ఈ.వో. పెద్దిగారి శ్రీకాంత్ వెల్లడించారు.

# ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను కలిసి ధన్యవాదాలు తెలిపిన నూతన డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్





**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా నూతనం గా నియమితులైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం ప్రధాన సలహాదారులు (సిఎం ప్రజవ్యవహారాలు)వేం నరేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. అదే విధంగా 2029లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని వజ్రేష్ యాదవ్ ని కోరారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం, నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని వేమ్ నరేందర్ రెడ్డి ,శ్రీధర్ బాబు లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో లిఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## – రాజ్యాంగ పీఠికను ప్రమాణం చేయించిన బిజెపి నేత దేవసాని బాలచందర్

**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిలుకా నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ ల విగ్రహలకు ఉప్పల్ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్ పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగ దినోత్సవం వర్ధిల్లాలని తెలియజేస్తూ భారత రాజ్యాంగ పీఠికను అందరి చేత ప్రమాణం చేస్తూ చదివించారు.ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే అది పరిపాలనకు సంబంధించిన నియమాల పుస్తకం కాదని, అది న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, వంటి విలువైన మార్గదర్శకాలు అందించిన అతి పవిత్రమైన గ్రంథమని, మన దేశం అనేక భాషలు మతాలు సంస్కృతులు వర్గాలతో ఒక్కటిగా నిలిపేందుకు కారణభూతం రాజ్యాంగమేనని తెలియజేశారు.మన రాజ్యాంగం పీడిత, సోషిత, వంచిత, అణగారిన, వెనుకబడిన వర్గాలకు హక్కులను ప్రసాదించడంతో పాటు పౌర విధులను, బాధ్యతలను, కర్తవ్యాలను కూడా తెలియజేసిందని అన్నారు. ప్రజాస్వామ్యం మనకు అందించిన అమూల్యమైన వారసత్వ నిధి భారత రాజ్యాంగమని దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో శామీర్పేట చంద్రయ్య , ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు దాసరి యాదగిరి , సంఘీ స్వామి యాదవ్ , బోడ విద్యాసాగర్ , బాలకృష్ణ , పెండెం నాగార్జున , పల్లె రాములు , డాక్టర్ అశోక్ , ముత్యాల కృష్ణా రెడ్డి , షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు రాములు , చింతల ఐలయ్య , దానయ్య తదితరులు పాల్గొన్నారు.



# దూరవిద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్

**కొత్తవలస ప్రగతి డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో అక్రమాలు**
**ఒక్కో విద్యార్థి నుంచి నాలుగు వేల నుంచి**
**పది వేల రూపాయల వరకూ వసూలు**
**ముందుగానే విద్యార్థుల చేతికి ప్రశ్నపత్రం**
**సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారిన విద్యార్థుల చిట్చాట్**
**స్క్వాడ్ను పంపించామన్న డైరెక్టర్**



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్షల్లో యథేచ్ఛగా మాస్ కాపీయింగ్ జరుగుతోంది. తమ వద్ద పరీక్షలు రాస్తున్న విద్యార్థుల నుంచి కొన్ని కాలేజీల యాజమాన్యాలు డబ్బులు వసూలు చేసి, ప్రశ్నపత్రాన్ని ముందుగానే లీక్ చేస్తున్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈ విధంగా వ్యవహరించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో విద్యార్థి నుంచి నాలుగు వేలు నుంచి పది వేల రూపాయల వరకూ వసూలు చేసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి కొందరు విద్యార్థులు ప్రగతి కాలేజీ పరీక్షా కేంద్రం ఎదురుగా ఉన్న జెరాక్స్ సెంటర్ వద్ద మాట్లాడుకుంటున్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పరీక్షకు నాలుగు వేల రూపాయలు చెల్లించినట్టు ఒక అభ్యర్థి చెప్పగా, ఎవరి ద్వారా ఫీజు చెల్లించారో ఆ వీడియోలో విద్యార్థులు చర్చించుకుంటూ కనిపించారు. ఈ వీడియో బయటకు రావడంతో మరోసారి దూరవిద్య పరీక్షల నిర్వహణపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ తరహా మాస్కాపీయింగ్కు సహకరించిన కాలేజీలపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

ప్రత్యేక ఏర్పాట్లు..ఏయూ దూరవిద్య కేంద్రం బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు సంబంధించి మొదటి, రెండు, మూడో సెమిస్టర్లతోపాటు 2019 నుంచి గత విద్యా సంవత్సరం వరకూ ఉన్న బ్యాక్లాగ్స్కు ఈ నెల 25 నుంచి పరీక్షలు నిర్వహిస్తోంది. ఇటు శ్రీకాకుళం నుంచి అటు గుంతకల్లు వరకూ 78 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఈ పరీక్షలకు పది వేల మందికిపైగా హాజరవుతున్నారు. అయితే పరీక్ష కేంద్రాలుగా ఉన్న కొన్ని కళాశాలల యాజమాన్యాలు ప్రశ్నపత్రాలను లీక్ చేస్తున్నాయి. కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ అండ్ పీజీ కాలేజీ నిర్వాహకులు డబ్బులు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే ప్రశ్నపత్రాలను పంపినట్టు తెలిసింది. అదేవిధంగా వారందరినీ ప్రత్యేకంగా ఒక గదిలో కూర్చోబెట్టి పరీక్షలు రాయించినట్టు చెబుతున్నారు. విద్యార్థులు ఆయా ప్రశ్నలకు సమాధానాలు రాసిన వెంటనే మైక్రో జెరాక్స్లను అక్కడ నుంచి తీసుకువెళ్లేలా ఆయాలను ఏర్పాటుచేసినట్టు తెలిసింది. పరీక్ష ప్రారంభమైన గంట మాత్రం జాగ్రత్తగా ఉండాలని, ఆ తరువాత మైక్రోజెరాక్స్లు తీసుకుని రాసుకోవాలని చెప్పినట్టు చెబుతున్నారు. ఇకపోతే, ఇదే కాలేజీకి చెందిన బీపీఈడీ, ఎంపీఈడీ కోర్సులకు సంబంధించి కూడా సెల్ఫ్ సెంటర్ను వేయించుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని చెబుతున్నారు. దూరవిద్యకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఏరోజుకారోజు కాస్త ముందు పంపినట్టయితే అక్రమాలకు చెక్ చెప్పేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.నిరంతరం తనిఖీలు చేస్తున్నాందూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ డీఏ నాయుడు డిగ్రీ, పీజీ పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తున్నామని దూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ డీఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కొత్తవలసలోని ప్రగతి డిగ్రీ కళాశాలను ఏయూ నుంచి వెళ్లిన స్క్వాడ్ తనిఖీ చేయగా, ఎనిమిది మంది విద్యార్థులు పట్టుబడ్డారన్నారు. వారిపై తదుపరి చర్యలు తీసుకోవాలని పరీక్షల విభాగానికి నివేదిక పంపిస్తున్నామన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం







**ఉప్పల్, నవంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి, స్వీకరించి 75 సంవత్సరాలు పూర్తయి వజ్రోత్సవ వేడుకలు జరుగుతున్న సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా నిర్వహించారు.
రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అశోక్ విచ్చేశారు. సభాధ్యక్షులు డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ఆత్మ ప్రజాస్వామ్యం అన్నారు.ముఖ్య అతిథి అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం ఈ దేశ ప్రజల ఆశాదీపం అని దీని పరిరక్షణ మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాలు అనే వరాలు ఇచ్చింది అన్నారు. రాజనీతి శాస్త్ర సహాయాచార్యులు పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం అనేది దేశ అంతిమ అధికారం, దానిని గౌరవిద్దాం అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ మాట్లాడుతూ విధినిర్వహణకి మించిన దేశభక్తి, సమాజసేవ లేదన్నారు. లౌకికవాదం పరిరక్షణ, సామ్యవాద సమాజ సాధన మనందరి లక్ష్యం కావాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రవేశికని ప్రతిజ్ఞగా చేయించారు.అధ్యాపకులు పాండురంగయ్య, జ్యోతి, జమున తదితర అధ్యాపకులచే శిక్షణ పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్ విద్యార్థులకు.. డిగ్రీ కళాశాల బిఏ విద్యార్థులచే క్విజ్ కార్యక్రమం నిర్వహించబడింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అశోక్ చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. క్విజ్ నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రీకాంత్, భరత్, సార్డోనిక్స్, కోమలి, లక్ష్మి, వైష్ణవి మొదలైన వారిని అధ్యాపకులు అభినందించారు.

# రామంతపూర్ జే ఎస్ పి ఎస్ ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం







**ఉప్పల్, నవంబర్ 26 (నమస్తే హైదరాబాద్):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతపూర్ లోని జేఎస్ పిఎస్ ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాలలో బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఈ దేశ ప్రజల ఆశాదీపం అని దీని పరిరక్షణ మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాలు అనే వరాలు ఇచ్చింది అన్నారు. రాజ్యాంగం అనేది దేశ అంతిమ అధికారం, దానిని గౌరవిద్దాం అన్నారు. విధినిర్వహణకి మించిన దేశభక్తి, సమాజసేవ లేదన్నారు. లౌకికవాదం పరిరక్షణ, సామ్యవాద సమాజ సాధన మనందరి లక్ష్యం కావాలని వక్తలు అభిప్రాయ పడ్డారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రవేశికని ప్రతిజ్ఞగా చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ కృష్ణమూర్తి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి పార్థసారథి పీజీ విద్యార్థులు, అధ్యాపక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అలా చెప్పినా వినకపోతే వెంటనే వాహనాలు సీజ్..




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రతీ రోడ్డు ప్రమాదంపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిటింగ్ నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రహదారి ప్రమాదానికి కారణం వాహనమా, డ్రైవరా, లేక రోడ్డు ఇంజనీరింగ్ లోపమా అన్న వివిధ అంశాలను గుర్తించేలా ఈ ఆడిటింగ్ జరగాల్సి ఉందని స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, రోడ్ సేఫ్టీ అథారిటీ, రవాణాశాఖ, జాతీయ రహదారులు, పురపాలక తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రోడ్ సేఫ్టీ ఏజెన్సీల నియామకం, రాష్ట్ర రహదారి భద్రతా నిధి, రహదారులపై బ్లాక్ స్పాట్లను సరిదిద్దటం, ప్రమాదాలను నివారించేలా క్రాష్ బారియర్లు, డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రతీ మూడు నెలలకు ఓ మారు ఈ అంశాలపై పురోగతిని సమీక్షించుకునేలా రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 15,462 రహదారి ప్రమాదాల్లో 6,433 మంది మృతి చెందటం ఆందోళనకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఇందులో మూడో వంతు ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్ల జరిగినవేనని, 53 శాతం మేర ప్రమాదాలు కార్లు, ద్విచక్ర వాహనదారుల సెల్ఫ్ యాక్సిడెంట్లు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రహదారి ప్రమాదాల్లో ఏపీ దేశంలో 8వ స్థానంలో ఉండటంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు, తిరుపతి, పలనాడు, అన్నమయ్య, కాకినాడ జిల్లాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువ ఉండటంపై కారణాలు ఆరా తీయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వాస్తవానికి ఓవర్ స్పీడ్ కారణంగా 79 శాతం మేర, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా 3 శాతం, మద్యం, మొబైల్ ఫోన్ల కారణంగా 1 శాతం చొప్పున ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జాతీయ రహదారులపై 42 శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటుంటే రాష్ట్ర రహదారుల పై 21 శాతం మేర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.
నిబంధనల మేరకు స్పీడ్ గవర్నర్లు అమిత వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో స్పీడ్ గవర్నర్లను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే రవాణేతర వాహనాలకూ వీటిని ఏర్పాటు చేసే అంశంపై ఆలోచన చేయాలని పేర్కొన్నారు. వాహనాల వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించేందుకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై ఇరువైపుల ప్రతీ అర కిలోమీటరు పరిధిని కవర్ చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. వీటిని ఆర్టీజీఎస్‌తో అనుసంధానించటంతో పాటు వెహికిల్ ట్రాకింగ్ కోసం ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని రవాణాశాఖకు సూచనలిచ్చారు. హెచ్చరికలు జారీ చేసినా అమిత వేగంగా ప్రయాణించే వాహనాలను సీజ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో వేగ నియంత్రణపై చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు కమిటీ మార్గ నిర్దేశాల మేరకు అన్ని చర్యలూ చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. డ్రైవర్ల శిక్షణకు కూడా ఆధునిక డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దర్శి, ఆదోని డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్ సైన్లు, రహదారుల పై బ్లాక్ స్పాట్లను సరిచేయటం, పాద చారులకు సదుపాయాలు, మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతీయ రహదారులపై ఉన్న 680 బ్లాక్ స్పాట్లను సరిదిద్దాలని సీఎం ఆదేశించారు. వాహనాల అల్టరేషన్లపై చర్యలు అనధికారికంగా వాహనాల్లో మార్పు చేర్పులపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బస్ బిల్డింగ్ కోడ్ ప్రకారం అనధికార ఆల్టరేషన్స్ ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఈ సమస్యను అధిగమించటానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలన్నారు. అనధికారికంగా మార్చేసిన స్లీపర్ బస్సుల కారణంగా ప్రమాదాల తీవ్రత మరింతగా పెరుగుతోందని అన్నారు. నాగాలాండ్ లాంటి ఈశాన్య రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించడానికి కారణాలేమిటన్న దానిపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ దెబ్బతినకుండా ఏపీలోనూ మార్పు చేర్పులపై ఆలోచన చేయాలని స్పష్టం చేశారు. స్లీపర్ బస్సులు వివిధ రాష్ట్రాల్లో వాహన పర్మిట్లపై కేంద్రానికి లేఖ రాయాలన్నారు. దీనిపై అధికారులు సమాధానం ఇస్తూ ఇప్పటి వరకూ అనధికారికంగా ఆల్టరేషన్ చేసిన ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిషన్ ఉన్న 134 బస్సులను సీజ్ చేసినట్టు సీఎంకు తెలిపారు. పాఠశాలల బస్సుల్ని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణేతర వాహనాల్లో స్పీడ్ గవర్నెన్సు విధానంపై కేంద్రాన్ని సంప్రదిస్తున్నట్టు తెలిపారు. రహదారులపై ప్రమాదాల సమయంలో అత్యంత వేగంగా సమీపంలోని ఆస్పత్రులకు బాధితుల్ని తరలించేందుకు 108 అంబులెన్సులు, జాతీయ రహదారుల అంబులెన్స్ లను ఇంటిగ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేలా చర్యలు ఉండాలన్నారు. జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ డ్రైవింగ్ నిబంధనల్ని ఉల్లంఘనల కేసుల్లో జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ చేయాలని సీఎం సూచించారు. ఐదుసార్ల కంటే ఎక్కువగా నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసేలా త్వరలోనే కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నట్టు అధికారులు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ మార్కింగ్ , రోడ్ మార్కింగ్ లను సరిచేయాలని అన్నారు. వాహనాల ఫిట్ నెస్ కోసం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. రీహాబిలిటేషన్ సెంటర్ ను ఏపీలో ఏర్పాటు చేసే అంశం పరిశీలించాలని.. రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్ మేరకు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, వైద్యారోగ్యం, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ అంశాలపై విస్తృతంగా ప్రచారం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కరెంట్ కనెక్షన్ ఇక మరింత సులభంగా




**నమస్తే హైదరాబాద్ :** కరెంట్ కనెక్షన్ కావాలంటే ఇకపై ఓ కంగారు పడిపోవాల్సిన పని లేదు. విద్యుత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు అస్సలు అవసరం లేదు. విద్యుత్ కనెక్షన్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన తిప్పలూ ఇక ఉండవు. ఇక అదనపు ఛార్జీల మాటే లేదంటోంది ఏపీ విద్యుత్ శాఖ. ఇందుకు కారణం ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తీసుకువచ్చిన సంస్కరణలే. కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏపీఈఆర్‌సీ విద్యుత్ కనెక్షన్ల విషయంలో తాజాగా కొన్ని సంస్కరణలు తీసుకువచ్చింది. దీంతో పైన చెప్పుకున్న బాధలు, ఇబ్బందులు అన్నీ తప్పనున్నాయని అధికారులు చెప్తున్నారు.
కొత్త ఇంటికి కరెంట్ కనెక్షన్ కావాలన్నా, కొత్తగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నా ఇక మరింత సులభమని అధికారులు చెప్తున్నారు. అలాగే విద్యుత్ స్తంభం నుంచి ఇళ్లు 30 మీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. కొత్తగా కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును ఇన్ని రోజులూ ఆ ఇంటి యజమానులే భరించాల్సి ఉండేది. కరెంట్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత.. విద్యుత్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాత.. ఈ మొత్తాన్ని నిర్ణయించేవారు. వీటికి అదనంగా డెవలప్‌మెంట్ ఛార్జీలు, సర్వీస్ లైన్ వంటివి అదనంగా వసూలు చేసేవారు. కరెంట్ సిబ్బంది అనధికారికంగా వసూలు చేసే పైకం దీనికి ఎక్స్‌ట్రా. అయితే ఇకపై వీటికి చెల్లుచీటీ పడనుంది. ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కొత్త విద్యుత్తు కనెక్షన్ల జారీలో తెచ్చిన సంస్కరణలతో వీటికి చెక్ పడనుంది.
ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సంస్కరణల ప్రకారం.. కొత్త కనెక్షన్, అదనపు లోడ్ కేటగిరీ ఆధారంగా ఛార్జీలు నిర్ణయిస్తారు. అలాగే అదనపు ఛార్జీలు అనేవి ఉండవు. గృహావసరాల విద్యుత్ కనెక్షన్లు (ఎల్‌టీ) అయితే కిలోవాట్‌కు రూ.1,500 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఒక కిలోవాట్ నుంచి 20 కిలోవాట్ల వరకూ అదనంగా ప్రతి కిలోవాట్‌కు రెండు వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. 20 కిలోవాట్ల నుంచి 150 కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు 12 వేల 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇక వాణిజ్య కనెక్షన్ల విషయానికి వస్తే కిలోవాట్ కరెంట్‌కు రూ.1,800, 20 కిలోవాట్ల విద్యుత్ వరకు అదనంగా ప్రతి కిలోవాట్‌కు అదనంగా2 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే 20 కిలోవాట్ల నుంచి 150 కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు 12,600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

# రాజ్యాంగ హక్కుల గురించి చిన్ననాటినుండే తెలుసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :** భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులచే నిర్వహించిన నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన రైట్ టు ఫ్రీడమ్ గురించి చెప్పాను. వారు అదంతా మాకు తెలీదు, ఎస్పీతో మాట్లాడమని చెప్పేవారు. పిల్లలకు చిన్నవయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నేను రాజకీయాల్లోకి వచ్చా. నేను స్టాన్ ఫోర్డ్ ప్రవేశపరీక్ష సందర్భంగా రాసిన వ్యాసంలో ప్రజాసేవ, పాజిటివ్ లీడర్ షిప్ తో సమాజంలో మార్పు వస్తుందని రాశాను. మీరు భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లినా నైతికతను వీడొద్దు. రాజకీయాల్లో పాజిటివ్ లీడర్ షిప్ తేవడానికి కృషిచేయండి. ప్రపంచంలో ఏ దేశంలోకి వెళ్లినా భారతదేశం, ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణంగా నిలబడాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...



**నమస్తే హైదరాబాద్ :** 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కోరుకొండ గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కోరుకొండ బస్టాండ్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# మహిళలను కించపరిచేలా విమర్శలు చేయడం తగదన్న సీఎం చంద్రబాబు



**నమస్తే హైదరాబాద్ :** మహిళలను కించపరిచేలా, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సాగుతున్న ధోరణులకు అడ్డుకట్ట పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో హద్దులు లేకుండా కొందరు మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని, ఈ దుష్ప్రచారాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి నేటి ఆడపిల్లలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల్లా ఏడవద్దు గాజులు తొడుక్కున్నావా' వంటి అవమానకరమైన మాటలను సమాజం నుంచి పూర్తిగా తొలగించాలని ఆయన హితవు పలికారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేశారని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశానని, విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వారి ప్రగతికి తోడ్పడ్డానని వివరించారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మన పౌరులకు అందించిన గొప్ప ఆయుధమని చంద్రబాబు కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఎన్నో అద్భుతాలు సాధ్యమయ్యాయన్నారు.ఒకప్పుడు ఛాయ్ అమ్ముకున్న వ్యక్తి ఈ దేశానికి ప్రధాని అయి దేశ దశ, దిశను మారుస్తున్నారంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. సాధారణ కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, భారతరత్నగా ఎదిగారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి అయ్యారు. అలాగే, ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది కూడా రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే అని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ఇచ్చిందని, కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలను విస్మరిస్తారని అన్నారు. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని, చట్టసభలకు వ్యక్తిగత కక్షల కోసం కాకుండా ప్రజాహితం కోసం రావాలని సూచించారు.మంచి, చెడులను విశ్లేషించుకునే శక్తి విద్యార్థులకు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సంక్షోభాలను చూసి భయపడకుండా వాటిని అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. తాను చిన్నప్పుడు లాంతరు వెలుగులో చదువుకుని, 1999లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని, ఇప్పుడు సొంతంగా ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి చేరుకున్నామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో విలువలు పెంపొందించాలనే లక్ష్యంతోనే చాగంటి కోటేశ్వరరావు వంటి వారిని నియమించామని తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, త్వరలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' లక్ష్యాలను కలిసికట్టుగా సాధిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులతో కలిసి 'కాన్సిటిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆలయాలకు మహర్దశ



శ్రీకాకుళం, నవంబరు 26 జిల్లాలోని ఎండల మల్లన్న, కొత్తమ్మతల్లి ఆలయాలకు మహర్దశ పట్టింది. ఈ రెండు ఆలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్)కింద ప్రభుత్వం భారీగా నిధులను కేటాయించింది. టెక్కలి మండలం రావివలసలోని ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి రూ.2.40 కోట్లు, కోటబొమ్మాళి మండలంలోని కొత్తమ్మతల్లి ఆలయానికి రూ.4 కోట్లు మొత్తం రూ.6.40కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఈ ఆలయాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ బుధవారం ఉత్తర్వులను జారీచేశారు. కాగా, ఈ ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు.

ఈ నెల 12న జరిగిన సీజీఎఫ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ రెండు ఆలయాలకు నిధులు మంజూరయ్యాయి. ఈ గ్రాంటును పొందేందుకు దేవదాయశాఖ కొన్ని కీలక నిబంధనలను విధించింది. ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో అలంకరణ ప్రాకారం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. మొత్తం అంచనా వ్యయం రూ.3 కోట్లు అని ప్రతిపాదించారు. సీజీఎఫ్ వాటా కింద ప్రస్తుతం రూ.2.40 కోట్లు విడుదల కాగా, మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్(ఎంసీ) నుంచి రూ. 60 లక్షలు మంజూరు చేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ మెమో జారీ అయిన తేదీ నుంచి ఒక నెల రోజులలోపు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ రూ.60 లక్షలు మొత్తాన్ని జమ చేయాల్సిఉంది. నిర్ణీత గడువులోపు జమ చేయకుంటే సీజీఎఫ్ గ్రాంట్ మంజూరు చేయబడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

కొత్తమ్మ తల్లి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.5 కోట్లు అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించారు. సీజీఎఫ్ గ్రాంటు కింద రూ. 4కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్(ఆలయ వాటా) కింద రూ.కోటి ఆలయ తరపున జమ చేయాల్సి ఉంటుంది. నెల రోజుల్లోగా ఈ మ్యాచింగ్ గ్రాంటును జమ చేయకుంటే.. సీజీఎఫ్ నుంచి మంజూరైన రూ. 4 కోట్లు రద్దు చేయబడతాయని నిబంధనల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ జమ చేయకుండా పరిపాలనాపరమైన, సాంకేతికపరమైన అనుమతులు పొందకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ టెండర్ల ప్రక్రియను ప్రారంభించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఈ ఉత్తర్వులను జిల్లా దేవదాయ శాఖ అధికారికి, ఆలయ ఎగ్జిక్యూటివ్ అ?థారిటీకి, ఇంజనీరింగ్ అధికారులకు పంపినట్లు కమిషనర్ కార్యాలయం తెలిపింది.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత..!

**పీఠికలోని ప్రతి అక్షరం రాజ్యాంగ విశిష్టతను చాటిచెప్పేదే..**

**రాజ్యాంగం స్ఫూర్తి బాటలో నడిచి.. ఉత్తమ పౌరులుగా ఎదగాలి..**

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**నమస్తే హైదరాబాద్ :** భారత ప్రజలకు అనుక్షణం తోడుగా, నీడగా ఉంటూ వస్తున్న రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమున్నత భారత రాజ్యాంగం చూపిన బాటలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిని అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థతో సగర్వంగా నిలిపిన రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న ఆమోదించుకోవడం జరిగిందని.. దేశ చరిత్రలో అపూర్వమైన ఈ ఘట్టానికి గుర్తుగా ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటున్నామని వివరించారు. రాజ్యాంగ పీఠికలోని ప్రతి అక్షరం రాజ్యంగ విశిష్టతను చాటిచెబుతోందని.. ఈ పీఠికలో పొందుపరిచిన రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలను తెలుసుకోవడం ద్వారా మనం ఎంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామనేది స్పష్టమవుతుందన్నారు. రాజ్యాంగ విశిష్టతను తెలుసుకోవడమనేది ఏదో ఒక్క రోజుకే పరిమితం చేసుకోకుండా



ప్రతిరోజూ రాజ్యాంగం గొప్పదనాన్ని గుర్తు చేసుకుంటూ ప్రగతి పథంలో పయనించాలని సూచించారు. రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషిచేసిన డా. బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల బాటలో యువత నడుస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# మాక్ అసెంబ్లీలో అదరగొట్టారు



**నమస్తే హైదరాబాద్ :** పాలకొండ, నవంబరు, 26 : అమరావతిలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో మన్యం విద్యార్థులు అదరగొట్టారు. తమ ప్రసంగాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ మాక్ అసెంబ్లీలో సీఎంగా జిల్లాకు చెందిన ఎం.లీలాగౌతమ్, ప్రధాన ప్రతిపక్ష నేతగా సౌమ్య వ్యవహరించారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ అందరినీ ఆకట్టుకుంది. ఒకరిపై ఒకరు ప్రశ్నల వర్షం కురిపించి.. సమాధానాలు రాబట్టుకునే తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి 175 మంది విద్యార్థులు మాక్ అసెంబ్లీకి హాజరయ్యారు. వీరంతా ప్రజాప్రతినిధుల పాత్రలను చక్కగా పోషించారు. పాలకొండ మండలం ఎం.సింగుపురం జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన నిహారిక ప్రతిపక్ష ఎమ్మెల్యే పాత్ర పోషించగా, గరుగుబిల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి దాసరి దినేష్ రూలింగ్ పార్టీ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. బలిజిపేట కేజీబీవీ విద్యార్థిని దువ్వ జయంతి హెూం మినిస్టర్ హెూదాలో మెరిశారు. ఇలా మన్యం విద్యార్థులు మాక్ అసెంబ్లీలో తమదైన శైలిలో ప్రతిభ చూపారు. ' మాక్ అసెంబ్లీకి హాజరవడం మరిచిపోలేని అనుభూతి. భారత రాజ్యాంగంపై మరింత గౌరవం పెరిగింది. రాజ్యాంగం విలువలు, ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల బాధ్యతలు తెలుసుకున్నాం. భవిష్యత్‌లో ప్రజలకు మా వంతు సేవలందిస్తాం.' అని పలువురు విద్యార్థులు తెలిపారు. వాడీవేడిగా చర్చ... మాక్ అసెంబ్లీలో పర్యావరణ పరిరక్షణ బిల్లు, క్రీడలపై విద్యార్థుల మధ్య వాడీవేడిగా చర్చ కొనసాగింది. ఒక దశలో ప్రతిపక్ష హెూదాలో ఉన్నవారు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సమయంలో కొందరిని మార్షల్స్ ఎత్తుకొని అసెంబ్లీ హాల్ నుంచి బయటకు తీసు కెళ్లారు. అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాలు పోలినట్టే ఈ కార్యక్రమం అంతా జరిగింది. శాసనసభలో కొంతమంది ప్రజా ప్రతినిధులు ప్రవర్తించే తీరును కళ్లకు కట్టినట్టు చూపించారు. అనంతరం సీఎం, మంత్రులతో విద్యార్థులకు ప్రత్యేక ఫొటో సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా నుంచి మాక్ అసెంబ్లీకి హాజరైన విద్యార్థులతో ఉన్న టీచర్లు పి.శ్రీరాంసాయి, ఎస్.సుబ్బలక్ష్మిని డీఈవో రాజ్‌కుమార్, ఏవో జోగినాయుడుతో అభినందించారు.



# అసంతృప్తిలో ఆ మూడు మండలాలు!




చిత్తూరు, నవంబరు 26 :జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల పుంగనూరు నియోజకవర్గ ప్రజల్లో సానుకూలత వ్యక్తమైంది. నగరి నియోజకవర్గ ప్రజలు మాత్రం ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఆక్రోశం వెల్లగక్కుతున్నారు.జగన్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకల నిర్ణయాన్ని చంద్రబాబు సరిదిద్దుతారని ఆశపడితే తీవ్ర నిరాశకు గురి చేశారంటున్నారు.

రొంపిచెర్లకు పీలేరే అనుకూలం

పుంగనూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కొత్తగా ఏర్పాటుకానున్న మదనపల్లె జిల్లాలో కలిపారు. పుంగనూరు, చౌడేపల్లె, సదుం, సోమల మండలాలు మదనపల్లె జిల్లాలో కలవగా.. రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలు చిత్తూరు జిల్లాలోనే కొనసాగించనున్నారు. నాలుగు మండలాల ప్రజలు తమకు చిత్తూరు కంటే మదనపల్లె చాలా దగ్గర అంటున్నారు. పులిచెర్ల మండల వాసులు కూడా తమ మండలాన్ని చిత్తూరు జిల్లాలో కొనసాగించడం పట్ల సంతోషపడుతున్నారు. రొంపిచెర్ల విషయంలో మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మండలానికి పీలేరు అన్నివిధాలా అనుకూలంగా ఉన్నా, చిత్తూరులో ఉంచడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్చిన హామీని ఎందుకు మరిచారు?

వైసీపీ ప్రభుత్వం చిత్తూరు జిల్లాను విభజించినప్పుడు నగరి నియోజకవర్గంలోని నగరి, నిండ్ర, విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాకు, పుత్తూరు, వడమాలపేట మండలాలను తిరుపతి జిల్లాకు కేటాయించింది.నగరి నుంచీ చిత్తూరుకు 75 కిలోమీటర్లు కాగా తిరుపతి 60 కిలోమీటర్లు. నిండ్ర, విజయపురాల నుంచీ చిత్తూరు 90 కిలోమీటర్లు వుంటే తిరుపతి 80 కిలోమీటర్లు. చిత్తూరుతో పోలిస్తే తిరుపతి చేరువ. రవాణా సదుపాయాలు మెరుగ్గా వున్నాయి. విద్య, వైద్య అవసరాలకు చిత్తూరు కంటే తిరుపతిపై ఎక్కువ ఆధారపడుతున్నారు ఈ మూడు మండలాల ప్రజలు. దీనికి తోడు గత ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, పాదయాత్ర సమయంలో లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నగరి నియోజకవర్గాన్ని పూర్తిగా తిరుపతి జిల్లాలో విలీనం చేస్తామని హామీలిచ్చారు.క్యాబినెట్ సబ్ కమిటీ కూడా అనుకూలంగా సిఫార్సు చేసినా హామీని నెరవేర్చకపోవడం పట్ల మూడు మండలాల ప్రజలు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.టీడీపీ శ్రేణులు సైతం నైరాశ్యంలో పడ్డాయి.

ంవెన్యూ సమస్యలు సులువుగా పరిష్కారం

పుంగనూరు నియోజకవర్గాన్ని మళ్లీ మదనపల్లె రెవెన్యూ డివిజనులో కలపడం హర్షణీయం. పుంగనూరు జమీందార్లకు సంబంధించిన భూసమస్యల్ని గతంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు సులువుగా పరిష్కరించేవారు. పలమనేరు డివిజన్‌లో కలిపిన తర్వాత అక్కడి అధికారులు ఇబ్బంది పడేవారు. పుంగనూరుకు పక్కనే ఉన్న మదనపల్లె జిల్లాకేంద్రం కావడం, పుంగనూరు ఆ జిల్లాలో కలవనుండడం సంతోషకరం.

– శరత్, న్యాయవాది, పుంగనూరు

మదనపల్లె కంటే చిత్తూరే దగ్గరపులిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలోనే కొనసాగించడం మాకు సౌకర్యమే. 'మా మండలాన్ని చిత్తూరు జిల్లాలో కొనసాగించండి. లేదంటే తిరుపతి జిల్లాలో కలిపేయండి'అని ఇప్పటికే సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు వినతులు ఇచ్చాం. 80 కిలోమీటర్ల దూరంలోని మదనపల్లె కన్నా, 40 కిలోమీటర్లలోని చిత్తూరు జిల్లా కేంద్రం మాకు దగ్గర.

–గోపి నాయుడు, ఎల్లంకివారిపల్లె, పులిచెర్ల మండలం

పీలేరు డివిజన్ సౌకర్యవంతంసదుం మండల ప్రజలు గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 60 కిలోమీటర్ల దూరంలోని పలమనేరు ఆర్డీవో వద్దకు వెళ్లేవాళ్లం. ఇప్పుడు సదుం మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్‌లో కలపడంతో ఆ సమస్య ఉండదు. జిల్లా కేంద్రం కూడా చిత్తూరు కంటే మదనపల్లె మాకు అనుకూలం.–నజీర్, సదుం

రొంపిచెర్ల విషయం బాధాకరంపుంగనూరు నియోజకవర్గాన్ని మదనపల్లె జిల్లాలో కలపడం సంతోషకరమే. కానీ, మా రొంపిచెర్ల మండలాన్ని చిత్తూరులో కొనసాగించడం బాధాకరం. మాకు చిత్తూరు 50 కిలోమీటర్ల దూరంలో వుంటే పీలేరు డివిజన్ కేంద్రం 13 కిలోమీటర్ల దూరంలో ఉంది. రొంపిచెర్లను చిత్తూరులో కాకుండా పీలేరు డివిజన్‌లో కలపాలని ఎక్కువ మంది ప్రజలు కోరుకుంటున్నారు.

–అమరనాథ రెడ్డి, జగడంవారిపల్లె, రొంపిచెర్ల మండలం

ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలినగరి, పుత్తూరు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల సభల్లో చంద్రబాబు, లోకేశ్, గాలి భానుప్రకాష్ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం దారుణం. హామీ నిలబెట్టుకోవాలి.

– గణేష్ పిళ్లై, విశ్రాంత ఉద్యోగి, నిండ్ర

పునఃపరిశీలన చేయాలినగరి, నిండ్ర, విజయపురం మండలాలను తిరుపతిలో కలిపే అంశాన్ని ప్రభుత్వ పెద్దలు పునఃపరిశీలించాలి. లేకుంటే విద్యార్థులకు, ఉద్యోగులకు ఇబ్బందులు తప్పవు.

–సమరసింహారెడ్డి, మల్లాకండ్రిగ, విజయపురం మండలం

తిరుపతే మాకు సౌకర్యంనగరి నుంచి తిరుపతికి రైలు సౌకర్యంతో పాటు ప్రతి 15 నిమిషాలకో బస్సు ఉంది. రవాణా సౌకర్యంతో పాటు విద్య, వైద్య సౌకర్యాలు కూడా తిరుపతిలోనే బాగున్నాయి. ఈ మూడు మండలాల ప్రజలకు తిరుపతితోనే అనుబంధం ఉంది. చిత్తూరుకు వెళ్లాలంటేనే నానా అవస్థలు పడాలి.

# రేషన్ డిపోల్లో సీసీ కెమెరాలు

**బియ్యం విక్రయాలకు చెక్ చెప్పేందుకు**

**ఉన్నతాధికారుల నిర్ణయం**

**తొలుత నెల్లూరు జిల్లాలో ఏర్పాటు**

**అక్కడ పనితీరు మదించిన తరువాత మిగిలిన జిల్లాల్లో...**

**ముందు గోదాముల్లో ఏర్పాటుచేయాలంటున్న డీలర్లు**

**విశాఖపట్నం/గాజువాక/ఆరిలోవ,**



**నమస్తే హైదరాబాద్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టడానికి పౌర సరఫరాల శాఖ కొత్త ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చింది. ప్రతి రేషన్ డిపోలో సీసీ కెమెరాలు అమర్చాలని ప్రతిపాదించింది. తొలుత నెల్లూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ కెమెరాలు ఏర్పాటుచేస్తున్నారు. రెండు, మూడు నెలల్లో అన్ని జిల్లాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పౌర సరఫరాల శాఖ సర్వర్‌కు అనుసంధానం చేస్తారు. రేషన్ డీలర్ల అసోసియేషన్‌ల ప్రతినిధులు ఇటీవల పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసినప్పుడు ఈ విషయం చర్చకు వచ్చింది.

ప్రభుత్వం కిలో బియ్యం రూ.46 చొప్పున కొనుగోలు చేసి డిపోల ద్వారా కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే పౌర సరఫరాల శాఖ సరఫరా చేసే బియ్యం వినియోగించేందుకు కార్డుదారుల్లో అత్యధికులు విముఖత చూపుతున్నారు. డీలర్ వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి కిలోకు రూ.12 నుంచి రూ.15 సొమ్ములు తీసుకుంటున్నారు. డీలర్లు ఆ బియ్యాన్ని వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి తెరదించాలని మంత్రిని అధికారులు కోరారు. డిపోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే బియ్యానికి బదులు సొమ్ములు తీసుకునే ప్రక్రియకు చెక్ పడుతుందని సూచించారు. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని అధికారులు ప్రతిపాదించగా నెల్లూరు జిల్లాలో డీలర్లు ముందుకు వచ్చారు. ఆ జిల్లాలోని అన్ని డిపోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు తరువాత పనితీరును మదించి మిగిలిన జిల్లాల్లో అమలు చేయాలని నిర్ణయించారు రేషన్ డిపోల్లో సీసీ కెమెరాల ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే ముందుగా పౌర సరఫరాల సంస్థ గోదాముల్లో పెట్టాలని డీలర్లు కోరుతున్నారు. పౌర సరఫరాల సంస్థ గోదాముల నుంచి ప్రతి నెలా సరకులను డిపోలకు సరఫరా చేస్తారు. అయితే ప్రతి బస్తాలో కిలో నుంచి రెండు కిలోల బియ్యం తక్కువగా ఉంటున్నట్టు డీలర్లు చెబుతున్నారు. అందువల్ల తొలుత గోదాముల్లో అక్రమాలు అరికట్టేందుకు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని డీలర్లు కోరుతున్నారు. అలాగే డీలర్లకు ప్రతి కిలోకు ఇప్పుడు ఇస్తున్న రూపాయి కమీషన్‌ను మూడు రూపాయలకు పెంచాలని అడుగుతున్నారు. అక్రమ బియ్యం కొనుగోలు చేసే రైస్‌మిల్లుల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాల్సి ఉంది.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ఏకంగా రూ. 98 వేలకోట్లు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ శుభవార్త అందింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పెట్టుబడి ఏపీకి రానుంది. రిలయన్స్ సంస్థ జాయింట్ వెంచర్ అయిన డిజిటల్ కనెక్షన్ ఏపీలో ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. 11 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు డిజిటల్ కనెక్షన్ బుధవారం (నవంబర్ 26) ప్రకటన విడుదల చేసింది.విశాఖపట్నంలో ఒక గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన డిజిటల్ కనెక్షన్.. 2030 నాటికి వచ్చే ఐదేళ్లలో 11 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుతో డిజిటల్ కనెక్షన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.మరోవైపు డిజిటల్ కనెక్షన్ అనేది రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్, డిజిటల్ రియాలిటీ జాయింట్ వెంచర్, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ల ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడంపై దృష్టి పెడుతుంది. మరోవైపు విశాఖపట్నంలో ప్రపంచస్థాయి ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు గూగుల్ ప్రకటించిన కొద్ది రోజుల్లోనే మరో ఏఐ డేటా సెంటర్ విశాఖపట్నానికి రానుండటం విశేషం. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదే కావటం విశేషం. మరోవైపు విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రిలయన్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర పీఎంఎస్ ప్రసాద్ విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. ఒక గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజే దీనిపై ఒప్పందం జరిగింది. అందుకు అనుగుణంగానే రిలయన్స్ జాయింట్ వెంచర్ అయిన డిజిటల్ కనెక్షన్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ డేటా సెంటర్ సుమారుగా 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

# ట్యాంకరు ఎలా పేలింది?



**నమస్తే హైదరాబాద్ :** శ్రీకాళహస్తి, నవంబరు 26 'సుధా సోమానీ' పరిశ్రమలో నైట్రోజన్ ట్యాంకరు ఎలా పేలింది.. దీనిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడులోని ఈ కర్మాగారంలో బుధవారంనాటి ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. క్రయోజనిక్ ప్రొపైన్ ఖాళీ ట్యాంకులో నైట్రోజన్ నింపుతుంటామని పరిశ్రమ నిర్వాహకులు అధికారులకు వెల్లడించినట్లు తెలిసింది. బుధవారం ఖాళీ ట్యాంకర్‌ను టెస్టింగ్ చేస్తుండగా పేలుడు జరిగినట్లు అధికారులకు వివరించారు. ఖాళీ ట్యాంకర్ అంత అధిక పీడనంతో ఎందుకు పేలిందనే సందేహాన్ని అ?ధికారులు వ్యక్తం చేస్తున్నారు. నైట్రోజన్ ట్యాంకులో నింపుతూ ప్రెజర్‌లో టెస్టింగ్ చేసే సమయంలో అధిక ఒత్తిడి కారణంగా ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేసి పేలుడు కారణాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.ఏం జరిగింది? శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడులో సుధా సోమానీ సిరామిక్ కర్మాగారంలో టైల్స్, బాత్‌రూం పరికరాలను తయారు చేస్తుంటారు. 50 ఎకరాల విస్తీర్ణంలోని ఈ పరిశ్రమంలో సుమారు 500 మంది సిబ్బంది ఉదయం 7 గంటలు, సాయంత్రం 7గంటలకు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం 11.30గంటల సమయంలో క్రయోజనిక్ ప్రొపైన్ ట్యాంకు పేలడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంకటగిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా చీరాలకు చెందిన పోతురాజు(31), ఒడిశాకు చెందిన అరబింద పాండా(25) మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చంద్రగిరికి చెందిన బాలాజీ, ఒడిస్సాకు చెందిన సౌభాగ్య నాయక్ అలియాస్ రంజన్ నాయక్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలుచేపట్టాలని కోరారు. ప్రమాద స్థలం పరిశీలన ఈ ప్రమాదం తెలిసిన వెంటనే శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ నాగార్జునరెడ్డి వెంకటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులతో మాట్లాడారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వాస్పత్రి మార్చ్యూరీకి తరలించారు. అనంతరం డీఎస్పీ సిబ్బందితో కలిసి పరిశ్రమలో ఘటన సంభవించిన ప్రాంతానికి చేరుకుని విచారించారు. ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్రాంచి సిబ్బంది పేలిన ట్యాంకర్ పరిసరాలను పరిశీలించారు. తిరుపతి నుంచి క్లూస్ టీం చేరుకుని పేలుడు ప్రదేశంలో మృతుల రక్తపు జాడలు, పలు నమూనాలను సేకరించారు.

# రైతును ఆదుకొనే మాంధన్ యోజన



**నమస్తే హైదరాబాద్ :** కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 26 ఆదరణ కోల్పోయి, వృద్ధాప్యంలో కష్టాల్లో ఉన్న రైతులకు అండగా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాంధన్ యోజన పథకం తెచ్చింది. అయితే ఈ పథకం గురించి రైతులకు పెద్దగా తెలియదు. చెప్పే వాళ్లూ లేరు. గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల సిబ్బందిగానీ, వారానికో, నెలకో గ్రామాలకు వెళ్లే వ్యవసాయ శాఖ అధికారులుగానీ ఈ పథకం గురించి రైతులకు చెబుతున్న పాపాన పోవడం లేదు. రైతులకు ఉపయోగపడే ఈ పథకం గురించి వ్యవసాయ శాఖ అధికారులే గాకుండా అన్ని విభాగాల అధికారులు రైతులకు తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తుండగా.. ప్రస్తుతం కేంద్రం ప్రత్యేకంగా కష్టాల్లో రైతుల కోసం ఈ పథకాన్ని అమలులోకి తెచ్చింది.

ఐదెకరాల్లోపు రైతులే అర్హులుఈ పథకానికి 40 ఏళ్లలోపు, ఐదెకరాల్లో వ్యవసాయ భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులే ఈ పథకానికి అర్హులు. భూరికార్డుల్లో పేరుండాలి. రైతు నిర్ణీత ప్రీమియం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే నేషనల్ పెన్షన్ స్కీమ్, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లో చేరిన వారు పథకానికి అనర్హులు. ప్రభుత్వ ఉద్యోగులు ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఆర్థిక స్థోమత ఉన్న వారు, ఇతర సామాజిక భద్రతా పథకాలను పొందుతున్న రైతులకు ఈ పథకం వర్తించదు.


ప్రీమియం నామ మాత్రమే..

రైతులు తమ వయస్సును బట్టి ప్రతి నెలా రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించే వెసలుబాటు ఈ పథకం ద్వారా కల్పించబడింది. దీనికి సమానంగా కేంద్ర ప్రభుత్వం అంతే మొత్తాన్ని జమ చేస్తుంది. 60 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లిస్తే.. ఆ తర్వాత ప్రతి నెలా రైతులకు రూ.3వేల పింఛన్ అందుతుంది. రైతు మరణించిన పక్షంలో భార్య, లేదా నామినీకి నెలకు రూ.1,500 సాయం అందజేస్తారు. ఈ పథకంలో లబ్ధి పొందాలనుకునే రైతులు తమ గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాల ద్వారా కానీ, పీఎం కిసాన్ పోర్టల్‌లో గానీ దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ నెంబర్, నామినీ, రైతు బ్యాంకు ఖాతా తదితర వివరాలను అప్‌లోడు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పింఛన్‌కార్డు జారీ అవుతుంది. ఆ తర్వాత రైతు ప్రతి నెలా తమకు నిర్దేశించిన ప్రీమియాన్ని బ్యాంకు ఖాతాకు జమ చేయాలి.

రైతులందరూ ఉపయోగించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల్లో ఈ పథకం ఎంతో ప్రయోజకరమైంది. రైతులకు వయసు మళ్లాక, ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా ఈ పథకం కాపాడుతుంది. ప్రతి రైతు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియం చెల్లించేలా ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది.

# రహదారి భద్రతా కౌన్సిల్ మీటింగ్‌లో సీఎం కీలక ఆదేశాలు!




సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో రోడ్ సేఫ్టీ ఏజెన్సీల నియామకం, రాష్ట్ర రహదారి భద్రతా నిధి, రహదారులపై బ్లాక్ స్పాట్లను సరిదిద్దటం, ప్రమాదాలను నివారించేలా క్రాష్ బారియర్లు, డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రతీ మూడు నెలలకు ఓ మారు ఈ అంశాలపై పురోగతిని సమీక్షించుకునేలా రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 15,462 రహదారి ప్రమాదాల్లో 6,433 మంది మృతి చెందటం ఆందోళనకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

అయితే ఇందులో మూడో వంతు ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్ల జరిగినవేనని, 53 శాతం మేర ప్రమాదాలు కార్లు, ద్విచక్ర వాహనదారుల సెల్ఫ్ యాక్సిడెంట్లు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రహదారి ప్రమాదాల్లో ఏపీ దేశంలో 8వ స్థానంలో ఉండటంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు, తిరుపతి, పలనాడు, అన్నమయ్య, కాకినాడ జిల్లాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువ ఉండటంపై కారణాలు ఆరా తీయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వాస్తవానికి ఓవర్ స్పీడ్ కారణంగా 79 శాతం మేర, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా 3 శాతం, మద్యం, మొబైల్ ఫోన్ల కారణంగా 1 శాతం చొప్పున ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జాతీయ రహదారులపై 42 శాతం ప్రమాదాలు చోటు చేసుకుంటుంటే రాష్ట్ర రహదారుల పై 21 శాతం మేర ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

నిబంధనల మేరకు స్పీడ్ గవర్నర్లు

అమిత వేగాన్ని నియంత్రించేందుకు వీలుగా ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో స్పీడ్ గవర్నర్లను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే రవాణేతర వాహనాలకూ వీటిని ఏర్పాటు చేసే అంశంపై ఆలోచన చేయాలని పేర్కొన్నారు. వాహనాల వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించేందుకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై ఇరువైపుల ప్రతీ అర కిలోమీటరు పరిధిని కవర్ చేసేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. వీటిని ఆర్టీజీఎస్‌తో అనుసంధానించటంతో పాటు వెహికిల్ ట్రాకింగ్ కోసం ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని రవాణాశాఖకు సూచనలిచ్చారు.

హెచ్చరికలు జారీ చేసినా అమిత వేగంగా ప్రయాణించే వాహనాలను సీజ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో వేగ నియంత్రణపై చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు కమిటీ మార్గ నిర్దేశాల మేరకు అన్ని చర్యలూ చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. డ్రైవర్ల శిక్షణకు కూడా ఆధునిక డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దర్శి, ఆదోని డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్ సైన్లు, రహదారుల పై బ్లాక్ స్పాట్లను సరిచేయటం, పాద చారులకు సదుపాయాలు, మార్కింగ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతీయ రహదారుల పై ఉన్న 680 బ్లాక్ స్పాట్లను సరిదిద్దాలని సీఎం ఆదేశించారు.

వాహనాల అల్టరేషన్లపై చర్యలు


అనధికారికంగా వాహనాల్లో మార్పు చేర్పులపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బస్ బిల్డింగ్ కోడ్ ప్రకారం అనధికార ఆల్టరేషన్స్ ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఈ సమస్యను అధిగమించటానికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషించాలన్నారు. అనధికారికంగా మార్చేసిన స్లీపర్ బస్సుల కారణంగా ప్రమాదాల తీవ్రత మరింతగా పెరుగుతోందని అన్నారు. నాగాలాండ్ లాంటి ఈశాన్య రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించడానికి కారణాలేమిటన్న దానిపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా రాష్ట్ర రెవెన్యూ దెబ్బతినకుండా ఏపీలోనూ మార్పు చేర్పులపై ఆలోచన చేయాలని స్పష్టం చేశారు. స్లీపర్ బస్సులు వివిధ రాష్ట్రాల్లో వాహన పర్మిట్లపై కేంద్రానికి లేఖ రాయాలన్నారు. దీనిపై అధికారులు సమాధానం ఇస్తూ ఇప్పటి వరకూ అనధికారికంగా ఆల్టరేషన్ చేసిన ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిషన్ ఉన్న 134 బస్సులను సీజ్ చేసినట్టు సీఎంకు తెలిపారు.

పాఠశాలల బస్సుల్ని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణేతర వాహనాల్లో స్పీడ్ గవర్నెన్సు విధానంపై కేంద్రాన్ని సంప్రదిస్తున్నట్టు తెలిపారు. రహదారులపై ప్రమాదాల సమయంలో అత్యంత వేగంగా సమీపంలోని ఆస్పత్రులకు బాధితుల్ని తరలించేందుకు 108 అంబులెన్సులు, జాతీయ రహదారుల అంబులెన్స్‌లను ఇంటిగ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించే వారిని ప్రోత్సహించేలా చర్యలు ఉండాలన్నారు.


జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ

డ్రైవింగ్ నిబంధనల్ని ఉల్లంఘనల కేసుల్లో జరిమానాల కంటే ముందు హెచ్చరికలు జారీ చేయాలని సీఎం సూచించారు. ఐదుసార్ల కంటే ఎక్కువగా నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసేలా త్వరలోనే కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నట్టు అధికారులు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ మార్కింగ్ , రోడ్ మార్కింగ్‌లను సరిచేయాలని అన్నారు.

వాహనాల ఫిట్ నెస్ కోసం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. రీహాబిలిటేషన్ సెంటర్ ను ఏపీలో ఏర్పాటు చేసే అంశం పరిశీలించాలని.. రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్ మేరకు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, వైద్యారోగ్యం, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ అంశాలపై విస్తృతంగా ప్రచారం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సెలబ్రిటీలు, ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సెన్సిటైజ్ చేసేలా సందేశాలు ఇచ్చేలా చూడాలన్నారు. ప్రతీ ఏటా నవంబరు నెలలో 3వ ఆదివారం రాష్ట్ర, జిల్లా స్థాయిలో రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని స్పష్టం చేశారు.



# సినిమా



## ఫ్యాన్స్‌కి రకుల్ రిక్వెస్ట్

సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరుగుతోంది. సెలబ్రిటీల పేరుతో ప్రజలను మోసం చేసే వ్యక్తుల నెట్‌వర్క్ పెరుగుతోంది. ఇటీవల, చాలా మంది నటీమణులు దీనిపై ఫిర్యాదు చేశారు. ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ కూడా తన అభిమానులను హెచ్చరించింది. కొందరు కేటుగాళ్లు రకుల్ ప్రీత్ సింగ్ పేరును ఉపయోగించి సందేశాలు పంపుతున్నారు. ఇది రకుల్ ప్రీత్ సింగ్ దృష్టికి వచ్చింది. దీంతో అలెర్ట్ అయిన ఆమె వాటి స్క్రీన్‌షాట్‌తో పాటు సోషల్ మీడియాలో దాని గురించి సమాచారం పంచుకుంది. 8111067586 మొబైల్ నంబర్ కు రకుల్ ప్రీత్ సింగ్ ఫోటోను వాట్సాప్ డీపీలో పెట్టారు. బయో వివరాలలో ఆమె సినిమా పేర్లు కూడా రాశారు. ఈ నంబర్ రుకుల్ ప్రీత్ సింగ్ దే అని చెప్పుకుంటూ చాలా మందికి సందేశాలు పంపారు. దీనిని గమనించిన రకుల్ వెంటనే అలెర్ట్ అయ్యింది. వెంటనే సోషల్ మీడియా వేదికగా తన ఫ్యాన్స్ కు ఒక స్పెషల్ రిక్వెస్ట్ పెట్టింది.

'హాయ్ ఫ్రెండ్స్.. ఎవరో నా పేరుతో ప్రజలకు వాట్సాప్ సందేశాలు పంపుతున్నారు. దయచేసి గమనించండి, ఇది నా నంబర్ కాదు. ఈ నంబర్ తో ఎవరూ ఛాటింగ్ చేయకండి.. దయచేసి దీన్ని బ్లాక్ చేయండి' అని రకుల్ ప్రీత్ సింగ్ అందరినీ హెచ్చరించింది.గతంలో హీరోయిన్ అదితి రావు హైదరి కూడా ఇలాంటి ఫేక్ ఐడీల బారిన పడింది. 'ఎవరో నా పేరుతో వాట్సాప్ చేస్తున్నారు. వారు నా ఫోటోను ఉపయోగిస్తున్నారు. ఫోటోగ్రాఫర్లకు సందేశాలు పంపుతున్నారు. ఫోటోషూట్‌ల గురించి ఆరా తీస్తున్నారు. నేను ఎవరికీ ఇలాంటి సందేశాలు పంపను. ప్రతిదీ నా బృందం ద్వారా వస్తుంది. అందరూ జాగ్రత్తగా ఉండండి' అని అదితి రావు హైదరి హెచ్చరించింది.

'కాంతార: చాప్టర్ 1' సినిమాలో నటించిన నటి రుక్మిణి వసంత్ కు కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. 9445893273 నంబర్ నుంచి కొందరు చాలా మందికి కాల్ చేశారు. ఈ విషయం రుక్మిణి వసంత్ దృష్టికి వచ్చింది. 'ఈ మొబైల్ నంబర్ నాది కాదు. దీని నుండి మీకు ఏదైనా సందేశం లేదా కాల్ వస్తే స్పందించకండి. అది నేను కాదని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. దయచేసి అలాంటి సందేశాలకు స్పందించవద్దు లేదా వారితో సంభాషించవద్దు' అని రుక్మిణి వసంత్ తన ఫ్యాన్స్ ను అలెర్ట్ చేశారు.





## జీలకర్ర నీళ్లు తాగితే అధిక బరువు సమస్యకు చెక్ పెట్టేయొచ్చని తెలుసా?

భారత్‌లో ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారు. %ఔనూ% డేటా ప్రకారం, భవిష్యత్తులో 27 కోట్ల మంది భారతీయులు ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది. జంక్ ఫుడ్, ఒత్తిడి, కదలిక లేని జీవితం, స్క్రీన్ టైమ్ పెరగడం.. ఇవే ప్రధాన కారణాలు. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, ఒత్తిడి, జాయింట్ పెయిన్స్ వంటివి 30 ఏళ్లలోపే వస్తున్నాయి. అధిక బరువు సమస్యను తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. బరువు నియంత్రణలో జీలకర్ర వాటర్? పాత్ర ఎలా ఉంటుందో తెలుసుకుందాం..జీలకర్ర నీళ్లను రోజూ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది మెటబాలిజాన్ని యాక్టివేట్ చేస్తూ, వెయిట్ లాస్ జర్నీని సపోర్ట్ చేస్తుంది. జీలకర్ర వాటర్ హెల్తీ డైట్, ఎక్సర్‌సైజ్‌తో కలిపినప్పుడే ఎఫెక్టివ్?గా పనిచేస్తుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తాయి, బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచుతాయి, డైజెస్టషన్‌ను ఇంప్రూవ్ చేస్తాయి. ఫలితంగా, మెటబాలిక్ హెల్త్ మెరుగుపడి, క్యాలరీ బర్నింగ్ పెరుగుతుంది. లో-క్యాలరీ మీల్స్‌లో ఫ్లేవర్ యాడ్ చేసి, కడుపు నిండిన ఫీల్ రావడానికి సహాయపడుతుంది.

ఎలా చేయాలి..

1-2 టీస్పూన్ల హోల్ జీలకర్రను 1-2 కప్స్ (250-500 మి.లీ.) నీళ్లు పోసి రూమ్ టెంపరేచర్ వాటర్‌లో 8-10 గంటలు నానబెట్టాలి. ఉదయాన్నే 5-10 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడగట్టాలి. ఈ జీలకర్ర నీళ్లను గోరువెచ్చగా ఉండగా తాగితే మంచి ఫలితం ఉంటుంది. రెండు చుక్కల నిమ్మరసం జోడించుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంది. పరగడపునే రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు తాగితే మెటబాలిజం మెరుగవుతుంది.

జీలకర్ర వాటర్ అధిక బరువు తగ్గించుకోవడానికి మ్యాజిక్ డ్రింక్ కాదు, కానీ శాస్త్రీయంగా దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని నిరూపితమైంది. దీనిలోని థైమోక్వినోన్, యాంటీఆక్సిడెంట్స్ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి, మెటబాలిజాన్ని బూస్ట్ చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున ఒక గ్లాసు వెచ్చని జీలకర్ర వాటర్ తాగితే రోజంతా క్యాలరీ బర్నింగ్ రేటు పెరుగుతుంది.

భోజనానికి 20-30 నిమిషాల ముందు తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది, ఎక్కువ తినే అలవాటు తగ్గుతుంది. ఇది బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గిస్తుంది. రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజూ 30 నిమిషాల వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు కచ్చితంగా కనిపిస్తాయి. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!



## రోజుకొకటి తింటే అమృతమే.

వేసవికాలంలో మామిడిపండ్ల కోసం ఎంతగా ఎదురు చూస్తారో.. శీతాకాలంలో లభించే సీతాఫలాల కోసం కూడా అంతే వేచి చూసే వారు ఉంటారు.. సీతాఫలాలు రుచిలోనే కాదు%ఔ% ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తాయి. వీటిలోని పోషకాలు.. శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.. అంతేకాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి.. సీతాఫలంలో విటమిన్ సి, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

అందుకే.. సీతాఫలాన్ని అమృత ఫలంగా పేర్కొంటారు. దీని రుచి మధురంగా ఉండటంతోపాటు.. దీనిలోని ఔషధగుణాలు పలు సమస్యలను నివారించేందుకు సహాయపడతాయి.. అయితే, సీతాఫలాన్ని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, వాంతులు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, దీని విత్తనాలు విషపూరితమైనవి.. కాబట్టి వినియోగంలో జాగ్రత్త అవసరం. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సీతాఫలాన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటున్నారు ఆరోగ్యనిపుణులు.. ఈ పండు తినడం ఎవరికి మంచిది కాదు.. దాని దుష్ప్రభావాలు ఏమిటో తెలుసుకుందాం..

సీతాఫలాన్ని ఎవరు తినకూడదు?

అలెర్జీలు ఉన్నవారు: కొంతమందికి సీతాఫలం తిన్న తర్వాత దురద, దద్దుర్లు, చికాకు లేదా ఇతర అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. అలాంటి లక్షణాలు కనిపిస్తే, సీతాఫలం తినకుండా ఉండటం మంచిది.జీర్ణ సమస్యలు ఉన్నవారు: సీతాఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తినడం వల్ల ఉబ్బరం, కడుపు నొప్పి, విరేచనాలు లేదా కడుపు నిండిన భావన వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.

అధిక ఐరన్ సమస్యలు ఉన్నవారు: సీతాఫలం ఐరన్ కు మంచి మూలం. అయితే, అధికంగా తీసుకుంటే, అది శరీరంలో ఇనుము స్థాయిలను పెంచుతుంది.. ఇది కడుపు నొప్పి, వికారం, మలబద్ధకం, కడుపు పొర, వాపు, పూతలు వంటి సమస్యలను కలిగిస్తుంది.

విషపూరిత విత్తనాల ప్రమాదం..

సీతాఫలం గుజ్జు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, దాని విత్తనాలు విషపూరితమైనవి. అందువల్ల, పండ్లను తినేటప్పుడు, విత్తనాలను తొలగించి, వాటిని మింగకుండా జాగ్రత్త వహించండి.

## మేకపోతు గంభీర్..

గౌహతి ఓటమి తర్వాత భారత క్రికెట్‌లో దుమారం మామూలుగా లేదు. కోల్‌కతా ఓటమి ఎల్లో అలర్ట్ అయితే గౌహతిలో ఓటమి రెడ్ అలర్ట్. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నా భారత బ్యాటింగ్ పేకమేడలా కూలింది. జడేజా మినహా ఒక్కరు కూడా క్రీజులో దమ్ముచూపలేక సౌతాఫ్రికా బౌలింగ్ దుమ్ములో కొట్టుకుపోయారు..సిరీస్ ఆరంభం నుంచే గంభీర్ వ్యూహాలు గందరగోళం సృష్టించాయంటున్నారు మాజీలు. టెస్టు సిరీస్ అంటే బుద్ధి, బలం, ఓపికగా క్రీజులోపాతుకుపోయే నేర్పు ఉండాలి. కానీ భారత జట్టు ప్రదర్శించిన తీరును చూస్తే వీటిలో ఏదీ నిలబడలేదు. వ్యూహాలు రాయి మీద నీళ్లు పోసినట్టే వృధా అయ్యాయి. గంభీర్ బాధ్యతలు తీసుకున్న రోజునుంచి అభిమానుల్లో ఓ ఆశ, ఓ ఊపిరి, ఓ దమ్ము కనిపించింది. కానీ ఆస్థాయిలో జట్టును గంభీర్ నడపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా లాంటి బలమైన జట్టుతో పోరాడుతూ కొత్త ఎక్స్‌పెరిమెంట్లు చేయడం ఆటగాళ్లను గందరగోళంలోకి నెట్టింది. బ్యాటింగ్ క్రమంలో సడెన్ మార్పులు జట్టుకు ప్రమాదకర స్థితిలోకి నెట్టింది.

గత రెండు దశాబ్దాల భారత క్రికెట్ చరిత్రను పరిశీలిస్తే.. ఎక్కువమంది కోచ్‌లు టీమ్‌ఇండియాకు మంచి ఫలితాలే అందించారు. గ్రెగ్ చాపెల్ మినహా, గ్యారీ కిర్‌స్టన్ , రవిశాస్త్రి, అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ ఇలా ప్రతి కోచ్ మంచి ఫలితాలను రాబట్టారు. కొంతమంది కోచ్‌లకు కెప్టెన్లతో పొసగకపోయినా, జట్టు ప్రదర్శన మాత్రం దెబ్బ తినలేదు. కానీ గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక టోటల్ పిక్చరే మారిపోయిందంటున్నారు మాజీ ఆటగాళ్లు.కానీ గంభీర్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉన్నాడు

ఇప్పుడు గంభీర్‌ను సోషల్ మీడియా ఓ ఆట ఆడుకుంటోంది. మాజీ ఆటగాళ్లతో పాటు సోషల్ మీడియాలో కోచ్ రాజీనామా చేయాలంటూ లాంటి హ్యాష్‌ట్యాగ్‌లు వైరల్ అవుతున్నాయి. అంతేకాదు లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ల రిటైర్‌మెంట్ వెనుక గంభీర్ హస్తం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మొత్తానికి దక్షిణాఫ్రికా చేతిలో వైట్ వాష్ పరాభవానికి ఎవరిని బాధ్యులను చేస్తారు.. ఎవరిపై వేటు పడుతుంది అనే చర్చ జరుగుతోంది. గంభీర్ కోచ్ అయ్యాకే ఈ రెండు పరాభవాలూ ఎదురయ్యాయి. మరి బీసీసీఐ ఎలాంటి డెసిషన్ తీసుకుంటుందో చూడాలి..



## మరుగుజ్జు అంటూ విమర్శలు.

దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అరుదైన ఘనత సాధించాడు. గత 25 ఏళ్లుగా ఏ దక్షిణాఫ్రికా కెప్టెన్‌కు సాధ్యం కాని రీతిలో, భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించాడు. బావుమా నాయకత్వంలోని దక్షిణాఫ్రికా జట్టు భారత్‌ను క్లీన్ స్వీప్ చేసి ఈ సిరీస్‌ను కైవసం చేసుకుంది.

రికార్డు విజయం..

టెంబా బావుమా సారథ్యంలో దక్షిణాఫ్రికా జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఇటీవల వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) గెలిచిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా జట్టు, ఇప్పుడు భారత్‌ను సొంతగడ్డపైనే ఓడించింది. కోల్‌కతా, గౌహతి వేదికలుగా జరిగిన టెస్టుల్లో విజయాలు సాధించి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బావుమా రికార్డులకెక్కాడు.

అజేయ నాయకుడిగా..

టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా బావుమా రికార్డు అమోఘంగా ఉంది. ఇప్పటివరకు అతను సారథ్యం వహించిన 12 టెస్టుల్లో దక్షిణాఫ్రికా 11 విజయాలు సాధించింది. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా (ఒక డ్రా) బావుమా తన జైత్రయాత్రను కొనసాగిస్తున్నాడు. బావుమా ఎత్తు తక్కువైనా, అతని ఆటతీరు, నాయకత్వ పటిమ ఆకాశమంత ఎత్తులో ఉన్నాయని విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. కోల్‌కతా టెస్టులో జస్ప్రీత్ బుమ్రా వంటి బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని జట్టును విజయతీరాలకు చేర్చాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..